

సత్యం అనుకున్నంతా అయింది!

మనిషికి అనుమానమంటూ రాగూడదు గానీ, వెధవది వచ్చిందీ అంటే ఎక్కువ సార్లు అది నిజమే అయికూర్చుంటుంది.

రెండురోజులు ముందుగా—ముందుసీటు కావాలని బస్సులో రిజర్వు చేయించుకున్నా అది అతగాడికి దక్కకపోవటమే...

ఆర్టీసీవాళ్ళు ఒక్కోసారి ఇలాంటి అర్థం లేని పన్లే చేస్తుంటారు — ఆ రిజర్వేషన్లలో-ఇద్దరు కూర్చుండే ఆ సీటుమీద మరో ఆడకూతురుకి సీటిచ్చారు-ఆలాంటి చప్పుపనికి డ్రైవరూ; తరువాత ఆ చెకింగ్ మాష్టరు క్షమాపణలు చెప్పుకుంటే మాత్రం సత్యం ఇబ్బందేమైనా తీరుతుందా?

'మేష్టరూ! కండక్టరు సీటు ఖాళీ... మీరు దయచేసి అక్కడ కూర్చోవాలి!' అన్నాడు వినయంగా డ్రైవరు.

'ఉహూం...' అన్నాడు పౌరుషంగా సత్యం.

పాపం ఆ అమ్మణి బిక్కమొఖం వేసుకొని సత్యం వంకే చూడసాగింది.

ఆ మొఖం చూస్తుంటే సత్యానికే జాలివేస్తోంది — అయితేనేం ఆర్టీసీ వాళ్ళ మీద ఏదో కసి — తను సీటెందుకు మారాలి?

చివరి సీట్లో సుబ్రమణ్యం లేచి నిల్చొని, 'కావాలంటే ఇక్కడకు రావయ్యా బాబు...నేవెళ్ళి ఆ కండక్టర్ సీట్లో కూర్చుంటాను!' అన్నాడు అదేదో హీరోలా మొఖం పెట్టి.

వెనక్కు తిరిగి ఓ పురుగును చూసినట్టుగా ఆ సుబ్రమణ్యాన్ని చూచాడు సత్యం.

ఆ అమ్మాయి తనవంకే చూస్తోంది!— అందునా జాలిగా!

ఛ! తనని ఆ అమ్మాయేమనుకుంటున్నదో?

ఆ ప్రశ్న మనస్సులో ఉదయించిన మరుక్షణంలోనే పట్టుమీద పటుత్వం జారిపోయింది. అన్నీ మర్చిపోయి చటుక్కున లేచి నిలబడ్డాడు.

అప్పుడు రాత్రి పదిగంటలు అవ్వొస్తోంది.

గుంటూరు వెళ్ళేటప్పటికి తెల్లవారి ఆరవుతోంది.

చంద్రం పెళ్ళి మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటలకు!

సీటులో నుంచి లేచి, పైన పెట్టిన రెగ్జిన్ బ్యాగ్‌ను చేతిలోకి విసురుగ్గా లాక్కొని ఆ అమ్మాయి ముందుగా — ఆ అమ్మాయి కళ్ళల్లోకి ఒక్కసారి చూసి వచ్చేశాడు.

అలా వస్తుండగానే ఆ సీత అన్నది: 'క్షమించాలి...మీకు ఇబ్బంది కలిగించాము!' తేలిగ్గా నవ్వింది గూడా.

ఆ నవ్వుకు మరింతగా జారిపోయాడు సత్యం: 'ఫరవాలేదండీ !' అన్నాడు. అవి, "నవ్వుతుంది...నవ్వకేం చేస్తుంది...ఇద్దరు కూర్చుండేసీట్లో ఇక ఒక్కతే 'రింగు రంగా' అంటూ కాళ్ళబార జాపుకు కూర్చుంటుంది!' అనుకున్నాడు లోపలే ఈర్ష్యగా.

మనస్సంతా చికాగ్గా వున్నది.

రెండు రోజులక్రితం రిజర్వు చేయించుకున్న తొమ్మిదో నెంబరు సీటుకు నువ్వులూ, నీళ్ళూ వదిలేశాడు.

డ్రైవరు 'అన్ ఆన్' మని గంట కొట్టాడు.

వదిగంటలవ్వటం బస్సుకదలటం ఒక్కసారే జరిగినయి.

వెధవది తనసీటు పోయింతరువాత—వివడిక్కావాలి ఈ బోడి వంక్చ్యుయాలిటీ!

అద్దంలోనుంచి అలోచిస్తూ బయటకు చూస్తుండగానే సందడి ఇట్టే తగ్గిపోయింది—అంతేగాకుండా జీబూ తాళ్ళా చెట్టు మీదిమీదికి ముసురుకు రాసాగినయి ...'ఏఁవిటా అని చూస్తూండగనే బస్సులో లైట్లుగూడా ఆరిపోయినయి.

ఏఁవిటో చుట్టూ ప్రదేశమంతా వెచ్చగా వున్నది.

అర్మ! ఇది కండక్టరుసీటు...అందునా ఇంజనుపక్కన!

ఒక్కసారి విసురుగా, విసుగ్గా ఆ చీకట్లోనే డ్రైవరు మొఖంలోకి చూచి ముందుకు చూడసాగాడు సత్యం.

వెన్నెల పిండి పారబోస్తున్నట్లుగా—వక్కన కొండలమీదనుంచి జారుతుంది.

ఆ అమ్మాయి—తన తొమ్మిదోనెంబర్ సీట్లో కాళ్ళు బారజాపుకొని 'రింగు రంగా' మంటూ కూర్చున్న ఆ అమ్మాయి —మొఖం కళ్లముందు మెదలసాగింది.—

ఆ అమ్మాయిని అంతకుముందే ఎక్కడో చూచినట్లున్న అనుమానమూ మెదడును తలవసాగింది.

'నీ అందానికి హేట్స్ ఆఫ్! సీతా !' అనుకున్నాడు.

ఛ! తను చాలా పారబాటు చేశాడు.

అహో ... ఈ కండక్టర్ సీటులేక పోతేనో...

అవును—

క్షణం సర్వం మరిచి ముందుకు వంగాడు.

—ఏఁవయ్యేది ?

తన పక్కన ... తన పక్కన— సీతకు కూర్చోక తప్పేదిగాదు!

నిజంగా ?

ఛ! ఛ! ఆర్టీసీవాళ్ళకు బుద్దిలేదు—నైటు సర్వీసులో కండక్టర్ వుండడని తెలుసుగదా — ఆ సీటెందుకు వుంచాలి ?

— ఎందుకుంచాలి ?

రేపు మళ్ళా హైద్రాబాద్ రాగానే కంప్లెయింట్ బుక్‌లో రాసేయాలి!

ఆర్టీసీవాళ్లు తనకు చేసిన అన్యాయానికి గానూ అమితమైన కోపమొచ్చింది సత్యానికి. అసహ్యంగా చూశాడు డ్రైవరు వైపుకు!

బస్సు తెగ మెలికలు తిరుగుతోంది.

— అవును! సీత తనను క్షమించమన్నప్పుడూ ఆమె పెదాలూ ఇలాగే మెలికలు తిరిగినయి...

ఎంత అందంగా తిరిగినయి!...

అసలు ఆమె అందాన్ని మరొకరి అందంతో పోల్చటానికే వీల్లేదు— చారడేసి కళ్ళులాగానే, చెవులకు చారడేసి రింగులున్నాయి. గడ్డంమీద అందంగా నల్లగా... పుట్టుమచ్చ, బ్యూటీస్పాటా ?...

'అరేయ్! చలపతీ! బెట్‌రా ... ఆ అమ్మాయి పోటీకి నిలబడితే మిస్ ఇండియా ఖాయం!...' అన్నాడు అలవాటుగా చలపతితో బెట్ కడుతూ. —తరువాత తను బస్సులో కూర్చున్నాడని గుర్తుకొచ్చి సర్దుకు కూర్చున్నాడు.

కారు చెట్ల నడుమనుంచి దూసుకు పోతోంటే— తన ముందు గ్లాసులో సీతను చూస్తున్నాడు సత్యం...

అసలు ఇంతకుముందు ఆ అమ్మాయిని ఎక్కడ చూశాడు తను ? సుల్తాన్‌బజారు లోనా?... ఎగ్జిబిషన్‌లోనా?... సాలార్‌జంగ్ మ్యూజియంలోనా ?...

ఉహూఁ...ఎక్కడో చూచాడు!

'అయ్యా! డ్రైవర్ బాబూ ... సీత నెత్తిమీదగా ఆ చిన్న లైటు వేశారు... ఆ పాపాయి మొఖం ... మన యెదురుగ్గా గ్లాసులో పాపలా కనబడుతుంటుంది...తరువాత మనకు నిద్రంటూ రాదు ... ఇక చూస్కో... నీ యిష్టమొచ్చినంత స్పీడులో పో... నన్ను సవ్యంగా మా చంద్రిగాడి పెళ్లికి అందిస్తే సరి!'

అలా అనుకుంటుండగానే విగ్రి ముందుకుపడ్డాడు.

సత్యమే గాదు... ప్రయాణం చేస్తున్న బాబురావులంతా ఎగిరిపడ్డారు...

దాని క్కారణం — ఆ డ్రైవర్‌బాబు బ్రేకును కిసుక్కున తొక్కేసి. లెఫ్ట్‌కు కోసి, రైటుకు లాగించి మళ్ళీ రోడ్డుమీద పోసాగాడు.

'అరేయ్! బెట్‌రా చలపతీ! సీత ముందుకు పడలేదు ... ఎందుకంటావా ... ఇద్దరు కూర్చుండే సీట్లో—పక్కకు తిరిగి వదుకున్నట్లుగా కాళ్ళబారచాపుకు కూర్చున్నది గనుక!'

అసలే గులాబిరంగు మనిషి. దానికితోడు గులాబిరంగు చీరె, గులాబిరంగుజాకెట్టు—అవును, బొట్టుకూడా అదే రంగు కదూ-ఉహూఁ...ఈసారి జాగ్రత్తగా చూడాలి!

'సీతా! నా పేరు సత్యం... నిన్ను కష్టాల్లో ఆదుకున్నది నేనే... కావాలని రిజర్వుచేయించుకున్న ఆ తొమ్మిదో నెంబరు సీటును నీకిచ్చేసింది నేనే! గుర్తుంచుకో...'

'గుర్ర్'మని మ్రోత రాసాగింది...

పక్కకు చికాగ్గా మొఖం తిప్పాడు — తెల్లవార్లూ ఇదో బోర్ కాబోలు...

బస్సు కాస్త చిన్నగా ఆగిపోసాగింది.

రోడ్డువక్కన నిలబెట్టాడు డ్రైవరు బస్సును...

చుట్టూ అంతా మైదానం...

విడమనైపుగా పెద్ద కొండ...

డ్రైవర్ సీట్లోనుంచి లేచి బాయినెట్ విత్తాడు.

'ఏఁమైంది ?' సత్యం అడిగాడు.

డ్రైవరు కళ్లెత్తి చూచాడుగాని సమాధానం చెప్పలేదు.

సత్యానికి కోపమొచ్చింది.

అయినా తమాయించుకున్నాడు.

బాయినెట్ ఎత్తిన డ్రైవరు ఇంజనులోకి వంగాడు.

ఏదో 'ఘుక్...ఘుక్' మనిపించాడు...అవి తిప్పాడు...ఇవి తిప్పాడు. మొఖంమీద చెమటను చెయ్యి మడతేసి తుడుచున్నాడు...

'ఏఁమైంది ?' మళ్లీ అడిగాడు సత్యం.

'ఎయిర్ లాక్ అయ్యింది, సార్!'

'అంటే—'

'ఇక బండి నడవదు!'...

'అరె...ఇప్పుడెట్లా!' లేచి నిలబడ్డాడు

BIGQUIZ NO. 93

Rs. 1,15,000

MAIN 1ST PRIZE Rs. 30,000 — UP TO 2 ERRORS Rs 10,000 — DEFENCE FUND: Rs. 2,000

BIGQUIZ 1ST PRIZE Rs. 41,000 — 2ND PRIZE Rs. 10,000 — UP TO 3 ERRORS Rs. 7,000

FREE

MINIQUIZ Rs. 15,000 — TRANSISTOR TO EVERY ALL-CORRECT (PRIZES UP TO 1 ERROR)

9 COUPONS FOR Rs 4

నెం. 93 : 12 క్లూలు (తెలుగు తర్జుమా

1. మన జీవనం అధిక మేరకు స్వార్థ ఆదేశాల వల్ల నడపబడుతున్నది మరియు ఆర్జన/అత్యాశ మానవ జాతియొక్క నిర్దేశక సిద్ధాంతం మరియు నియంత్రక ఆవేశం అయిపోయింది.

2. ఇతిహాసం వృద్ధి బొందుతున్నది, యుగం/కళ నిస్తబ్ధం అయింది.

3. సముద్రం మనఅందరి దీని మరియు నిశ్చల శాంతి మొదలుకొని భీభత్స తుఫాను వరకు దాని ప్రతి అంశమున్ను సౌందర్య/సంకటభరితమై వున్నది.

4. ఎవరైనా అవినయ/బోర్ (అల్లరి) పురుషునకు లేక వనితకు స్వయంగా తన కోసం ఏదైనా పని చేయుమని చెప్పగానే తక్షణం మీ ముఖం మీద తిరస్కారమును తెలుపును.

5. పరిపూర్ణతా ప్రాప్తి నిమిత్తం కొద్ది స్పర్థ/వ్యాఖ్యానం వంటిది ఏదీ లేదు.

6. తల్లిదండ్రులు తమ సంతాన రక్షణ/వర్ణన ఎంత అత్యధికంగా జరుపుదురో అది విస్మయకరవిషయం.

7. వ్యవసాయం/యుద్ధం పురుషుని కార్యం మరియు అది నిత్యము వుండును.

8. ఘనత / సఫలత బీజమందు అంతిమ పతనకారి క్రిమి కూడా వున్నది. ప్రథమ విషయమందలి పరిణామములను ద్వితీయ విషయం యొక్క కారణములందు లెక్కించవలసి యున్నది.

9. ఈర్ష్య / పిచ్చి అత్యధిక సందర్భాలలో జ్ఞానభరిత కరుణ బదులు క్రూర మనోరంజితమును పురికొల్పును.

10. ప్రతి తల్లియున్ను తన పిల్లల జీవనమును/ప్రేమకు మాత్రమే కేవలం మూలాధారముగుటయే గాక, ఆనందం, సుఖము, దాక్షిణ్యమునకుకూడ మూలాధారమై యుండవలెను.

11. ఒక గొప్ప చిత్రకారుడు / యోచనాపరుడు ఎంత మేరకు తన సమయమును ప్రతిబింబింప చేయునో మరియు దానిపట్ల ఎంత మేరకు ప్రాబల్యత జూపునో చెప్పుట సులభం కాదు.

12. నిశుద్ధ కళ ఈశ్వరుని స్తుతించును, వ్యాపారిక కళ వ్యక్తి/ఉత్పత్తిని ప్రశంసించును.

13. తల్లిదండ్రుల ధనసంపద/అభీష్టములు పిల్లలకు ఉచిత జీవనోపాధులను నిర్ణయించుటలో అరుదుగా ప్రయోజనకారి యగును.

14. యుద్ధకాలమందు పైశాచికము /మోసము సర్వదా సులభ నేరారోపణయై వుండును.

15. తెలివైన జనులు మూర్ఖుల సహవాసంలో కొంత క్రూరత/గంభీరత సిఫారసు చేశారు.

16. భగవంతుని మీరు ఎంత ఎక్కువగా ప్రేమించి శ్రద్ధాభక్తులతో ఆయనయందు కలిగియుండువారో మీరు అంత ఎక్కువగా ఆయనసమీపముననుండే భావమును యుందురు మరియు మానవీయశక్తి సంపత్తి/ [illegible] తక్కువగా ఆధారపడి యుందురు.

NO: 93—MAIN 12 CLUES

(1) Our life is mostly guided by selfish motives and ACQUISITION/AMBITION has become the guiding principle and ruling passion of humanity.

(2) History develops, AGE/ART stands still.

(3) The sea belongs to us all, and every aspect of it from halcyon calm to howling hurricane is fraught with BEAUTY/CALAMITY.

(4) It's quite enough to tell a BOOR/BORE to do a thing for him or her to refuse you on the spot.

(5) There's nothing like a little COMPETITION/CRITICISM to make for perfection

(6) It is astoundind with what fervour parents will DEFEND/DESCRIBE their progeny.

(7) FARMING/FIGHTING is and always will be a man's job.

(8) The seed of GREATNESS/SUCCESS must carry also the germ of ultimate downfall; the effects of the former must be numbered among the causes of the latter.

(9) JEALOUSY/LUNACY, in the great majority of cases, arouses cruel amusement, rather than understanding sympathy.

(10) Every mother should be not only the source of LIFE/LOVE, but the source of joy, of happiness, of kindness, to her children.

(11) It is not easy to say how far a great PAINTER/THINKER reflects his time and how far he influences it.

(12) Pure art praises the Lord. Commercial art praises a PERSON/PRODUCT.

BIGQUIZ—16 CLUES
(Along with first 12 clues)

(13) The RICHES/WISHES of parents are rarely helpful in determining suitable careers for their children.

(14) In wartime, SAVAGERY/TREACHERY always is the handiest accusation.

(15) Wise men have recommended a certain SEVERITY/SOLEMNITY in the company of fools

(16) The more you love and trust Him, the nearer you will feel to Him, and the less you will depend on human power and WEALTH/WISDOM.

మాయ

సత్యం.

డ్రైవర్ బాయినెట్ అలాగే ఎత్తి వుంచి క్రిందకుదిగాడు .. ప్రయాణీకులూ దిగి అతగాడిచుట్టూ మూగసాగారు.

సత్యంకు ఏం చేయాలో తోచలేదు, అర్ధరాత్రి ... తలవంచుకొని క్రిందకు దిగసాగాడు.

'ఏమైందండీ?' సీతగొంతు.

ఠక్కున ఆగిపోయాడు సత్యం! 'ఏదో పాడయిపోయిందిట...సరిగ్గా చెప్పటంలేదు! అన్నాడు ఆమె వైపుకు చూస్తూ.

'అయితే ఇప్పుడేం చేయాలి మనం!' అన్నది దిగులుగా ఆ అమ్మాయి...

'అదేనేనూ ఆలోచిస్తున్నాను!' అన్నాడు మరింత దిగులుగా సత్యం. 'ఎప్పటికి బయిల్దేరేను ఇది!'

'కొద్దిగా కనుక్కోండి...ప్లీజ్!' అన్నది జాలిగా సీత.

ఒక్కక్షణం తదేకంగా సీత మొఖంలోకి చూశాడు: 'ఏదైనా అర్జంటు పనిమీద వెళుతున్నారా?'

'అర్జంటు అనికాదు...వెళ్ళాలి! ఈ అర్ధరాత్రి...' నసుగుతున్నట్లుగా ఆగిందామె.

చుట్టూ చూశాడు—బండి మొత్తానికీ సీత ఒక్కతే ఆడకూతురు!

'ఏం ఫరవాలేదండీ... మే ము ం తా లేమూ?'

'ఏమో బాబు ... నేనింతవరకూ ఒక్కదాన్నే ఎప్పుడూ రాత్రి ప్ర యా ణ ం చేయలేదు...అందునా ఇప్పుడీ గొడవ!'

'కాసేపు క్రిందకు దిగండి...చల్లగాలి పీల్చొచ్చు!'

సీత భయంగా సత్యం మొఖంలోకి చూస్తూ, 'వద్దండీ...ఇక్కడే కూర్చుంటాను!' అన్నది.

'మీ యిష్టం!' బయటకు వచ్చేశాడు సత్యం...అలా అంత తొందరగా ఆమె ముందునుండి ఇవతలకు రావటం ఇష్టం లేకపోయినా...

డ్రైవర్ చుట్టూమూగి జనం ఇంకా అలాగే గుమి గూడివున్నారు.

బయటకు వచ్చి వెన్నెల్లో చుట్టూ చూశాడు.

—చుట్టూ అంతా ఎండుగడ్డి తప్ప మరేమీలేని బీడునేల.. ఒకవైపున కొండ... అక్కడక్కడా ఒంటరిగా చిన్న

గుబురులా ఒకటి రెండుచెట్లు...అయితేనేం చల్లటిగాలి ప్రాణానికి ఎంతో హాయిగా వున్నది!

డ్రైవరుబాబు అడిగిన అడ్డమైన ప్రశ్నలన్నిటికీ హాపిగ్గా సమాధానం చెబుతున్నాడు.

వాటిసారాంశం: ఏద్రైనా బస్సు హైదరాబాద్ వెళ్ళేది కనబడితే దాంట్లో అతగాడు వెళ్లి రిలీఫ్‌ను పట్టుకువస్తాడు అది వస్తేనే ప్రయాణీక మహాశయులకు మోక్షం!

గో...హిందా...

భక్తజనులారా!...ఎవరికి వారు దారి చూచుకుందురు...సీట్లమీద పడుకుందురో లైటువేసుకొని తువ్వాలలు పరిచి చిల్లర డబ్బులతో పేకాడుకుందురో' — ఎవరో భక్త్యాగ్రేశరుడు అరిచాడు!

'షుమారు ఎంతసేపు పడుతుందంటారు?'

'గంటపట్ట వచ్చు... రెండు గంటలు పట్టవచ్చు...నాలుగు గంటలు పట్టవచ్చు...లేదా తెల్లవారవచ్చు!' డ్రైవర్ బాబు ఉవాచ.

'భోజనకాలే ... భగవన్నామస్మరణా ... గోహిందా!'

సత్యం లోపలకు ఎక్కాడు. సీత సీటు ఎదురు సీట్లో సీతతో మాటలు కలిపేటందుకు అన్నట్లుగా కూర్చున్నాడు.

'మనం ఎప్పుడు ఇక్కడనుంచి వెళ్ళగలిగేది...ఆపైన వున్నవాడికే తెలుసుట!'

'యిప్పుడెలా మరి!'

'బస్సులో కునికిపాట్లు పడటమే!'

'అయ్యో!...ఛీ! ఛీ! ఇవాళ లేచినవేళ మంచిదిగాదు ..మా తమ్ముడిని తీసుకు వచ్చినా బాగుండేది ... నే నే వద్దని ఉంచేశాను!'

'రక్షించావు, సీత!' అనుకున్నాడు సత్యం.

'మీరు సత్యంగారు గదా!' అన్నది అతడి మొఖంలోకి తదేకంగా చూస్తూ.

సత్యం షాక్ కొట్టినట్లుగా కలవరపడ్డాడు.

'మీకెలా తెలుసు?' అన్నాడు వింత వింతగా.

'నేను రామ్మూర్తి చెల్లెల్నండి!' అన్నది నవ్వుతూ.

మాయ

ఇప్పుడు తెలిసింది సత్యానికి...ఆ అమ్మాయిని ఇదివరకు ఎక్కడ చూసింది... రామ్మూర్తి చంద్రం మిత్రుడు...చంద్రంతోటే తను ఒకటి రెండుసార్లు వాళ్లింటికి వెళ్లాడు!

'అయితే మీరూ చంద్రం పెళ్లికేనా? రామ్మూర్తిగారేరి?' ... ఉత్సాహంగా అడిగాడు.

'లేదండి...నేను అర్జంటుగా వెళ్లవలసి విజయవాడకు బయల్దేరాను...రేపేగదూ చంద్రంగారి పెళ్లి... అన్నయ్యకు ఏదో పని ఉన్నదల్లే వున్నది...బయల్దేరలేదు!'

అంత మిత్రుడైన రామ్మూర్తి చంద్రం పెళ్లికి రాకపోవటం సత్యానికి విచిత్రంగానే అనిపించింది.

'మీ పేరు శారద గదూ?'

'అవునండీ!'

శారద శూన్యంలోకి చూస్తూ కూర్చుండిపోయింది — కన్నార్పకుండా మ[illegible] కే చూస్తున్నది.

సత్యమూ శారదను కన్ను లార్పకుండా చూస్తున్నాడు — ఎంత అందమైన దా మొఖం?

'బయట చల్ల గాలిలో నిల్చుందాం పదండి!'

ఉలిక్కిపడింది శారద...ఏదో మగతలోనుంచి ఊడిపడ్డట్లుగా కళ్లు రెపరెపలాడించింది. కలవరపాటుగా సత్యం మొఖంలోకి చూడసాగింది.

'క్రిందకు దిగుదామండి!'

'పదండి!'

ఇద్దరూ క్రిందకు దిగారు.

ఆ వాతావరణం చాలా హాయిగా వున్నది సత్యానికి...పండు వెన్నెల...చల్లటిగాలి...పక్కనే ఓ అందమైన పడతి...

కాని—తెలిసిన అమ్మాయి అనుకుందేటప్పటికిల్లా ఇదివరకటిలా ఊహించుకోలేకపోయాడు ఆ అమ్మాయిని... ప్రేమగా చూసుకా లేకపోతున్నాడు.

ఓరగా కళ్ళు పక్కకుతిప్పి చూశాడు.

సన్నగా, పొడుగ్గా, ఆ వెన్నెల్లో మంచు బొమ్మలా మెరిసిపోతోంది...

..మెళ్లో నీలంరాళ్ళ గొలుసు...

'కాస్త అలా నడుద్దామా అండీ...'.

'మొత్తానికి చంద్రంగారు పెళ్ళి చేసుకుంటున్నారు!' అన్నది.

రెండడుగులు సత్యం వెనుకగా వ...

'ఎంత పుచ్చుకుంటున్నారు కట్నం!'

'తెలియదండీ!' ఆశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూడసాగాడు. ఆమె మాటల్లో విరుపు అతడికి అర్థం కాలేదు. 'కనీసం పది హేను వేలు ఉండకపోతుందంటారా?'

నవ్వి వూరుకుంది శారద.

ఇద్దరూ చాలా చిన్నగా నడుస్తున్నారు.

ఇద్దరిని మౌనం తెరలా అడ్డుకుంటోంది.

'...కాస్సేపు ఇక్కడ కూర్చుందామా అండీ!' అన్నది ఓ వంతెన గట్టును చూస్తూ—ఓ పదినిముషాల తరువాత!

అప్పటికే వాళ్ళు బస్సు దగ్గరనుండి ఓ ఫర్లాంగు దూరం నడిచారు.

'అలాగే!...'

జేబురుమాల పరిచాడు. శారదా జేబురుమాల విడదీసి వేసింది.

ఇద్దరూ కూర్చున్నారు ఆ వంతెన మీద.

ఆ వంతెన క్రిందగా ఎండిపోయిన చిన్న కాలువ...అంతా నిశ్శబ్దంగా వున్నది...ఏదో టాక్సీ దూసుకుపోయింది...

పక్కన ఎక్కడో నక్క ఏడుపు...

అటువైపు చూశాడు.

కాలువ పక్కగా సమాధులు కనపడ్డాయి. చుట్టుపక్కల ఎక్కడా ఊరు లేకపోయినా అక్కడ సమాధులుండటం చూచి ఆశ్చర్యపోయాడు సత్యం. అట్టే చూస్తూ ఉండిపోయాడు

అందులో మధ్యగా ఎత్తుగా వున్న— నల్లబడిపోయి, సగం విరిగిపోయిన సమాధి మీద ఓ గద్ద వాలివున్నది.

—శారద పక్క పాపిడి తీసింది. జడ వదులుగా అల్లుకున్నది...

'అసలు సమాధులు ఎందుకు కడతారు?' శారద ప్రశ్నకు ఉలిక్కిపడ్డాడు సత్యం.

ఒక్కక్షణం ఆగి, ఆమె వైపు చూస్తూ, '[illegible] అలా వస్తున్నది!'

శారద నిట్టూర్పు విడిచింది.

'చచ్చినమనిషి చెడకుండా కప్పేస్తోందా?' అన్నది జాలి పడుతున్నట్లుగా.

సత్యం మాట్లాడలేకపోయాడు.

'పూర్వంనుండీ ఇలాంటివే కొన్ని ఆచారాలు — మనుష్యుల్ని సమాధుల్లా కప్పేస్తున్నాయి కదూ...ఆ సమాధుల మీద రాబందులూ వాలతున్నాయి!'

విచిత్రంగా శారద మొఖంలోకి ఆ వెన్నెల్లో చూడసాగాడు.

నవ్వింది శారద బరువుగా.

'ఛ! ఎందుకీ వెధవ కబుర్లు...మరింకేమైనా మంచివి మాట్లాడుకుందాం చెప్పండి!'

ఆమె నవ్వితే బాగుంటుందనిపించింది సత్యానికి. ఆ బుగ్గల్లో సొట్టలు...ఎందుకూ నవరత్నాలే ఏరకోవచ్చు ఈ వెన్నెలలో...

తనూ శారదా...బోటు షికారు... ఆమె తల తన ఒళ్లో అందేలా ఆకాశంలో మేఘాలు ... గాలిలో తేలిపోతున్న ఆమె పమిటే పడవ తెరచాప...

'ఇదివరకెప్పుడన్నా చంద్రం గారితో మా యింటికి వస్తుండేవారు...ఈ మధ్య అసలు రావడమేలేదు!' కళ్ళల్లోకి చూస్తూ అడుగుతున్నట్టే అనిపించింది సత్యానికి.

'ఏదండీ ... ఆఫీసులో పని ఎక్కువయింది...అది పుస్తె కట్టిన పెళ్ళాం కంటే గూడా గుదిబండ అయిపోయింది!' హాయిగా నవ్వాడు.

ఆ వెన్నెల్లో మీద మల్లెలు కురుస్తున్నట్టే అనిపిస్తోంది.

'అంటే పుస్తె కట్టిన పెళ్ళాం ఓ పెద్ద గుదిబండ అనా మీ ఉద్దేశ్యం ?'

ఫక్కున నవ్వింది.

సత్యమూ తేలిగ్గా, హాయిగా నవ్వాడు.

'పెళ్ళయితేగాని నిజం తెలియదు...నలుగురూ అనే మాటనే నేనూ అన్నాను!'

'—శారదా! నీవే నాకు తోడయితే ఆ సామెత వట్టి అబద్ధమని నిరూపిస్తాను గూడా—' అని లోపలే అనుకున్నాడు.

శారదా సత్యం మాటలకు నవ్వింది.

హైదరాబాద్ వైపుకు వెళుతున్న కారును అందరూ కలిసి ఆపినట్టున్నారు... జనం మూగారు...కొద్ది నిముషాల తరువాత డ్రైవర్ను తీసుకొని కాబోలు బయల్దేరింది.

శారద వైపుకు చూచాడు సత్యం...

దూరంగా...సమాధుల మీదగా ఇంకా నక్క ఏడుపు వినిపిస్తూనే వుంది...

'నాకు ఆ అరుపు వింటుంటే భయమేస్తున్నది!' అన్నది శారద.

'బస్సు దగ్గరకు వెళ్దామా ?' ఆమె మొఖంలోకి చూస్తూ అన్నాడు.

ఆలాగే ఆమె మొఖంలోకే చూస్తూ వుండిపోయాడు.

శారదే తనదైతే...

—మనస్సంతా ప్రఫుల్లమయింది.

'బి. ఏ. పాసయితే ... ఇంకా చదువుతారా?' అడిగాడు.

'దొరికితే ఉద్యోగం చేయాలని వున్నది ...కాని, రాబందులంటే నాకు భయం !'

అధాట్టుగా తలెత్తాడు.

'అంటే మీ ఉద్దేశ్యం ?'

'ఉద్దేశ్యాలేమున్నది...నా అందం నన్ను నాశనం చేస్తుందేమోనని భయంగా వున్నది!' గిరుక్కున మొఖాన్ని పక్కకు తిప్పుకున్నది.

'ఎందుకనుకుంటున్నారు మీరు అలా అని!' దొంగలా భయం భయంగా అడిగాడు —తనను అపార్థం చేసుకోవటం లేదుగదా, శారద!

ఒక్కక్షణం ఆమె తటపటాయించింది. నిట్టూర్పు విడుస్తూ, 'ఎవరిదాకాను ఎందుకు? చంద్రంగారే నామీద ఓ రాబందై వాలబోయారు!'

'శారదా!' ఆవేశంగా ముందుకు వంగాడు సత్యం. 'ఏమిటి మీరంటున్నది?'

'నిజం! మా అన్నయ్య మిత్రుడిగా ఆయనను గౌరవించాను ... చనువుగా తిరిగాను...విద్యావంతుడిగా అభిమానించాను... మంచి మనస్సు ఉన్నవాడని ప్రేమించాను... నన్ను నన్నుగా గౌరవిస్తారని ఆశించాను...'

'ఏమైంది?' విభ్రాంతిగా ఆమె మొఖంలోకే చూస్తూ వుండిపోయాడు సత్యం.

'—ఆయనా ఓ మామూలు మనిషిలా ప్రవర్తించాడు!'

'అంటే!'

ఆమె కంఠానికి దుఃఖం అడ్డు పడింది. తల బరువుగా అటూ యిటూ ఊపింది. కళ్ళల్లో నీళ్ళు గిర్రుమన్నాయి.

'వద్దు పోనీయండి ... నన్ను గతాన్ని మర్చిపోనివ్వండి ... ఇప్పుడవన్నీ వద్దు!' నూతిలోనుంచి మాటలు వినబడ్డట్టుగా వినబడుతున్నాయి.

మంచు బొమ్మలాంటి ఆమె కరి నీరై పోతున్నట్టే అనిపిస్తోంది.

'ఏమైనా అసభ్యంగా ప్రవర్తించాడా?'

తల అడ్డంగా ఊపింది. అంతవరకూ అదృష్టవంతురాలినే నేను... నన్ను నేను రక్షించుకో గలిగాను!'



'మరి...?'

చెప్పలేదు శారద. చటుక్కున లేచి నిలబడింది.

'ఏమైంది శారదా ... ఏంజరిగింది ... చెప్పండి ప్లీజ్!' బుజాలు పట్టుకొని ఆమె కళ్లల్లోకి చూస్తూ అడగాలనిపించింది.

సత్యమూ లేచి నిలబడ్డాడు.

'చెప్పండి...ఏమైంది.'

'నేను లేందే బ్రతకలేనన్నారు ... నన్ను విడిచి ఒక్క క్షణం ఉండలేనన్నారు...నేను తన సర్వస్వం అన్నారు ... నేనే తన న్నారు...' ఆమెకు దుఃఖం ఆగలేదు.

'మరి మిమ్మల్నెందుకు వివాహం చేసుకోవటం లేదు?...ఒక్క అడుగు ముందుకు వేశాడు సత్యం.

'నేను కట్టుకున్న ఆశా సౌధాలు ... వెలిగించుకున్న దీపాలు రప్ మన్నాయి ... ఆయనగారికీ నాకూ నడుమ యిరవై వేల రూపాయల కట్నం అడ్డుగోడలు కట్టి వేసింది...శనవ తెరలను దించి వేసింది!'

'ఓరి రాస్కెల్...అంత బుద్ధిహీనంగా ప్రవర్తించాడా?'

దూరంగా ఇంకా నక్క ఏడుస్తూనే వున్నది.

—ఎందుకు అంత ఆస్తి వుంచుకొని కట్నం కోసరం కక్కుర్తిపడటం ... శారద అందం ముందు ఆ కట్నపు విలువ ఎంత?

'ఛీ! ఛీ!...'

మాయ

'మా సంగతి తెలుసు ... మా స్థితి గతులు తెలుసు ... అంతదాకా ఎందుకు మా అన్నయ్య మనస్సు తెలుసు ... వాడు నయాపైసా కట్నం పుచ్చుకోలేదు...నాకూ నయాపైసా కట్నమివ్వడని తెలుసు ... అన్నీ తెలిసి ఆయన నాతోనూ, నా మనస్సుతోనూ ...' చటుక్కున మొఖం తిప్పుకున్నది.

సత్యానికి ఆవేశమొచ్చింది.

నరాల్లో రక్తం ఉరకలు పరుగులతో పారసాగింది. అతడు ఊగిపోతున్నాడు ...

'నీవేం బాధపడబోకు శారదా!...ఇంతలో దిగులుపడవల్సిన అవసమేమీ లేదు ... నీవనుకుంటున్నట్లుగా అందరూ రాబందులు గాదు...నేనున్నాను... నేనున్నాను శారదా... మనం చంద్రదంలా మేడల్లో ఉండలేక పోవచ్చు... కార్లల్లో తిరగలేక పోవచ్చు ... విమానాలు ఎక్కలేక పోవచ్చు...కానీ, మంచి మనుష్యుల్లా, నిర్మలమైన మనస్సులతో స్వర్గంలోలా మనుకున్నదాంట్లోనే ఉండగలుగుతాం... పూలపల్లకీలలో తిరగ గలుగుతాం...' అతడి ఛాతి ఎగిరెగిరి పడుతోంది. అతడు ఆమె ముందుకు వచ్చేశాడు.

శారద వింతగా సత్యం మొఖంలోకి చూడసాగింది.

ఆమె అందాన్ని సత్యం కళ్ళతో త్రాగేస్తున్నాడు.

ఆమె అందంలో... లీనమైపోసాగాడు. ఆమెలో కరిగిపోసాగాడు. పండువెన్నెల్లో దేవకన్యలా మెరిసిపోతున్న ఆమె ముందు నిలబడి తనని తాను తమాయించుకోలేక పోతున్నాడు.

'నిజం శారదా!...మన భావి జీవితమంతా ఓ నందనోద్యానవనమే ... మనకు ప్రతిదీ పూలబాటే... ప్రతిక్షణం స్వర్గమే... నీవు ఊఁ అంటే...మన వివాహాన్ని నిముషాల మీద జరిపించే పూచీ నాది...!'

ఆమె ఉచ్ఛ్వాస నిశ్వాసాలు అతడి మొఖం మీదగా వేడిగా జారిపోతున్నాయి.

'క్ష మిం చం డి ... మీరు ఆవేశపడుతున్నారు ...' ఒక్కక్షణమాగింది; 'నాకు మ్యాచ్ సెటిల్ అయింది...బెజవాడలోనే!' అన్నది ఎటో చూస్తూ — ఒక్క అడుగు వెనక్కువేసింది.

సత్యం అధాట్టుగా తూలి పడబోయాడు.

అతడి నెత్తిన ఏదో రాయి విరిగి పడ్డట్లయింది...నిభాయించుకోలేక పోతున్నాడు.

తలంతా బరువెక్కింది కళ్ళముందు వెన్నెల నల్లరంగును పులుము కుంటోంది.

శారద దూరంగా... దూరంగా...మరింత దూరంగా జరిగిపోసాగింది...

తను అగాధంలోకి జారిపోతున్నాడు... చుట్టు చీకటి ... రాళ్ళు ... ముళ్ళు ... గోతులు...దొర్లిపోతున్నాడు.

సమాధాలు...రాబందులు...

చుట్టూ ఎక్కడా ఇళ్ళులేవు...అయినా సమాధులు ... రాబందులు ... నక్కలు ... ఏడ్పులు...సమాధులు...రాబందులు...సమాధులు...వాటిమీద రాబందులు...

సత్యానికి చటుక్కున వాళ్ళ నాన్న గుర్తుకు వచ్చాడు.

పెళ్ళి కావాల్సిన ఇద్దరు చెల్లెళ్ళు గుర్తుకు వచ్చారు.

తన పెళ్ళితో— తన చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు ముడిపెట్టుకు కూర్చున్న తండ్రి కోరికే గుర్తుకు వచ్చింది...

— ఇంకా నయం, తను అన్న మాటలు వింటూనే ఆమె 'ఊఁ' అనలేదు!

అతడు అగాధంలో నుండి సమాధుల మీదగా లేస్తున్నాడు...